క్లుప్తంగా

అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

విశ్రాంత శాస్త్రవేత్త అచ్యుత రామారావు



క్రోసూరు: యువత ఆత్మనిర్భర భారత నిర్మాణం కోసం కృషి చేయాలని విశ్రాంత శాస్త్రవేత్త అచ్యుత రామారావు అన్నారు. బుధవారం క్రోసూరులోని జైభారత్ పబ్లిక్ స్కూల్‌లో జాతీయభివృద్ధిలో యువత పాత్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ జైనేంద్రరెడ్డి అధ్యక్షత వహించారు. నేడు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను కనుగొనే దిశగా యువత కృషి చేయాలన్నారు. అనంతరం రామారావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పాపారావు పాల్గొన్నారు.

పాఠశాల నిర్మాణ పనులు పరిశీలన



అచ్చంపేట: మండలంలోని చింతపల్లిలో తుదిదశకు చేరిన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల భవన నిర్మాణ పనులు, చెరుకుంపాలెంలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు బుధవారం పరిశీలించారు. నాణ్యతను తనిఖీ చేశారు. త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టరుకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, ఎంపీడీఓ పి.శివసుబ్రహ్మణ్యం, ఎంఈఓ ఆర్.నరసింహారావు, ఎంపీటీసీ గుర్రం కొండలు, చెరుకుంపాలెం సర్పంచి చింతగుంట్ల అనూరాధ, హనుమంతరెడ్డి దంపతులు, ఎంపీటీసీ సుంకర సీతమ్మ పాల్గొన్నారు.

ఇంటింటికి జగనన్న సంక్షేమ ఫలాలు

నకరికల్లు: మండలంలోని చాగల్లు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి పాల్గొని ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. వ్యవసాయశాఖ ద్వారా నూరుశాతం రాయితీపై అందిస్తున్న కందివిత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ నగేష్, వ్యవసాయాధికారి కె.దేవదాసు, గ్రామ కార్యదర్శి వేల్పుల భాస్కరరావు, డీడీఓ ఎం.సత్యనారాయణ, వీఆర్వో పి.బ్రహ్మయ్య, అలపర్తి భాస్కరరావు, కాంద్రు బిక్షమయ్య, అలపర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తొలగించ లేదు... పక్కన పెట్టాం

తహసీల్దార్ కె.సురేష్‌నాయక్

సత్తెనపల్లి(ముప్పాళ్ల): నూతన తహసీల్దార్ కార్యాలయం వద్ద గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని తొలగించలేదని... అభివృద్ధి పనులకు అడ్డుగా ఉండటంతో కేవలం తీసి పక్కన పెట్టామని తహసీల్దార్ కె.సురేష్‌నాయక్ తెలిపారు. బుధవారం పలువురు టీడీపీ నాయకులు నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి శిలాఫలకం ఎలా తొలగించారంటూ నానా హంగామా చేశారు. తహసీల్దార్‌ను కలసి గత ప్రభుత్వ హయాంలో వేసిన శిలాఫలకాన్ని ఎలా తొలగిస్తారని అడగటంతో శిలాఫలకాన్ని తొలగించలేదని, కార్యాలయానికి వచ్చేందుకు అవసరమైన సీసీ రోడ్డు నిర్మాణానికి అడ్డుగా వస్తుండటంతో తీసి పక్కన పెట్టామని వివరించారు.

పండ్లతోటలకు నూరు శాతం రాయితీ

నకరికల్లు: పండ్లతోటలు సాగుచేయడానికి ఆసక్తి కలిగిన రైతులకు ఐదెకరాలలోపు పరిమితితో ఉపాధి హామీ పథకం కింద నూరుశాతం రాయితీ అందిస్తున్నట్లు హార్టికల్చర్ అధికారి డీ.నవీన్‌కుమార్ తెలిపారు. మండలంలోని వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు నకరికల్లులో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఐదెకరాల కన్నా తక్కువ ఉన్న రైతులకు 40శాతం రాయితీ వస్తుందన్నారు. ఉద్యాన శాఖ ద్వారా పూలు, కూరగాయలు సాగుచేసే రైతులకు 40శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీం ద్వారా ఆహార పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి 90శాతం రుణాలు, 35శాతం రాయితీ అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

క్రోసూరు: మండలంలోని దొడ్లేరు గ్రామానికి చెందిన వివాహిత కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఇన్‌చార్జి ఎస్‌ఐ కృష్ణారావు బుధవారం తెలిపారు. వివరాలు.. ఆరేటి అరుణ(32), వెంకటేశ్వర్లుతో 12 సంవత్సరాల క్రితం వివాహం అయింది. ఇద్దరు సంతానం. భర్త మద్యానికి అలవాటు పడి నిత్యం ఘర్షణ పడుతుండడంతో మనస్తాపానికి గురై ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి సుబ్బాయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

కరోనా కాలంలో కన్నబిడ్డలా వచ్చాడు....

నాకు కరోనా సోకి తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో మా కుటుంబ సభ్యులు పట్టించుకోలేదు. మా ప్రాంతం మొత్తం లాక్‌డౌన్‌లో ఉంది. నాతో పాటు మా నాన్నకు కరోనా వచ్చింది. ఆ సమయంలో మా వలంటీర్ వెలితోటి చిన్నబాబు మా కుటుంబాని అదుకున్నారు. మా ఇంటికి వచ్చి మాకు అవసరమైన మందులు, పౌష్టికాహారం అందించాడు. మాకు కరోనా వ్యాధి పూర్తిగా తగ్గే వరకు మాకు అండగా నిలిచాడు. వలంటీర్ లేకపోతే మా కుటుంబం పరిస్థితి ఏలా ఉండేదో ఆలోచిస్తే భయంగా ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు అని పెదకూరపాడు మండలం పొడపాడుకు చెందిన దాసరి కర్మేలు వలంటీర్ సేవలను గుర్తు చేసుకున్నారు.



పొడపాడులో పింఛన్ ఇస్తున్న వలంటీర్ వెలితోటి చిన్నబాబు

- సేవకు కేరాఫ్ వలంటీర్లు
- కష్టకాలంలో అడుగడుగునా అండగా..

పెదకూరపాడు: ప్రజలు అవసరమైన సేవలను ఉచితంగా పొందుతున్నారు. అదీ వలంటీర్ల వ్యవస్థతో సాధ్యమైంది. ఇప్పుడు కార్యాలయాల చుట్టూ తిరిగే బాధలేదు.. పింఛన్ కోసం ఎదురు చూసే పనిలేదు.. రేషన్ ఎప్పుడు వస్తుందోనని చింత చెందలేదు.. వైద్యం కోసం అవస్థలు చెందనవసరం లేదూ.. సంక్షేమ పథకాలు గురించి బెంగ లేదు.. అర్హత ఉంటే మీ ఇంటి వద్దే సేవలు అందే పరిస్థితి ఇదంతా వలంటీర్లతో సాధ్యమైంది. ప్రస్తుతం ఆ వార్డుల పరిధిలో ప్రజలలో మమేకమైపోయారు. ఎలాంటి సేవలకైనా ముందుంటూ ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా పని చేస్తున్నారు. ఇటీవల పవన్‌కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలతో సేవలు అందుకుంటున్న ప్రజలు మండిపడుతున్నారు.

గుంటూరు వెళ్లి పింఛన్ అందజేసి..



వాసా వెంకాయమ్మ, రాజుపాలెం వలంటీర్. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటికి వెళ్లి అందజేస్తోంది. అందరికి అందుబాటులో ఉండి సేవలందిస్తోంది. కొన్ని రోజులుగా గ్రామానికి చెందిన కూనిశెట్టి కోటేశ్వరమ్మ పింఛన్ తీసుకోలేదు. ఇంటికి వెళ్లి వాకబు చేసింది. వితంతు అయిన ఆమె వైద్యశాలలో చేరినట్లు ఇరుగుపొరుగు వారు చెప్పారు. స్పందించిన వలంటీర్ గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పింఛన్ అందించేది. కోటేశ్వరమ్మ కుటుంబ సభ్యులు వెంకాయమ్మ సేవలను ఎప్పటికి మరువలేమని గుర్తుచేసుకుంటున్నారు.

మూడు నెలలు ఆస్పత్రికి వెళ్లి..



అంచులవారిపాలేనికి చెందిన గలబా ఆదిశేషమ్మ ప్రతి నెల గ్రామ వలంటీర్ల ద్వారా ఇంటి వద్దనే వృద్ధాప్య పింఛన్ తీసుకుంటుంది. అనారోగ్యంతో ఆమె గుంటూరు ప్రైవేటు వైద్యశాలలో చికిత్స కోసం చేరింది. ఆపదలో ఉన్న ఆమె నాకు ఇక పింఛన్ అందదేమోనని దిగులు చెందే సమయంలో గ్రామ వలంటీరు గలబా లక్ష్మీతిరుపతమ్మ తన సొంత ఖర్చులతో గుంటూరు వెళ్లి ప్రతి నెల పింఛన్ అందించింది. ఇలా మూడు నెలలు అందించింది. పింఛన్ పొందుతున్న ఆదిశేషమ్మ వలంటీరు లక్ష్మీతిరుపమ్మ చేయి పట్టుకుని నీ రుణం తీర్చుకోలేనమ్మా , నీకు నేను రుణపడి ఉంటాను. అని కృతజ్ఞతలు తెలిపింది.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

ఎంపీపీ హనుమంతరావు



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ మేకల హనుమంతరావు

అమరావతి: సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టారని ఎంపీపీ మేకల హనుమంతరావు తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయం జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మొత్తం 172 ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మాధురి, తహసీల్దారు విజయశ్రీ, గ్రామ సర్పంచి రాజేశ్వరి, ఉప సర్పంచి నిమ్మా విజయ సాగర్‌బాబు, సచివాలయాల కన్వీనర్ రాంబాబు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

సత్తెనపల్లి(ముప్పాళ్ల): పట్టణంలోని 6వ సచివాలయం పరిధిలోని 9,10వ వార్డు యాదవ హాస్టల్ నందు జగనన్న సురక్ష బుధవారం నిర్వహించారు. మొత్తం 1340 గృహాలకు గాను 1058 గృహాలు సందర్శించి 342 టోకెన్‌లకు గాను 330 మందికి ధ్రువీకరణపత్రాలు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సూరిబాబు, ఎస్.సాంబశివరావు, కోఆప్షన్‌సభ్యులు మౌలాలి, కౌన్సిలర్లు చుక్క శాంతిశ్రీ సాగరిక, పెద్దింటి గోవిందమ్మ, నాయకులు చుక్కామోజేస్, పెద్దింటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మేనేజర్ ఎస్.సాంబశివరావు పాల్గొన్నారు.

ధన్యజీవి సుబ్బరాయశ్రేష్ఠి

నరసరావుపేట ఈస్ట్: ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను ఆరు దశాబ్దాల క్రితమే అందించిన నాగసరపు సుబ్బరాయశ్రేష్ఠి ధన్యజీవి అని పలువురు వక్తలు కొనియాడారు. శ్రీసుబ్బరా య అండ్ నారాయణ కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి సుబ్బరాయశ్రేష్ఠి 66వ వర్ధంతిని బుధవారం కళాశాల ఆడిటోరియంలో నిర్వహించి ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ, పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి అరవై ఏళ్ల క్రితమే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతిగది, కర్మల సత్రం, మంచినీటి అవసరాలను తీర్చేందుకు నాగసరపు బావి, శ్రీపట్టాభిరామ స్వామి ఆలయం, మంచినీటి చలివేంద్రంతో పాటు పాఠశాల, కళాశాలను ఏర్పాటు చేసిన దాత సుబ్బరాయశ్రేష్ఠి అని కొనియాడారు. కార్యదర్శి ఎస్.సుబ్బరాయ గుప్త, ఉపాధ్యక్షుడు పి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ సోము మల్లయ్య పాల్గొన్నారు.

పథకాలు చేరువ చేసేందుకే జగనన్న సురక్ష

- జేసీ శ్యాంప్రసాద్
- ఏనుగుపాలెంలో గ్రామసభ



ఏనుగుపాలెంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జేసీ శ్యాంప్రసాద్

వినుకొండ(నూజెండ్ల): జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వినుకొండ రూరల్ మండలం ఏనుగుపాలెం గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ నూరుశాతం సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నచిన్న సాంకేతిక సమస్యలతో జనన, మరణ, కౌలురైతు, ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ నమోదులో సమస్యలు వంటి పత్రాలు అవసరమైన వారిని గుర్తించి గ్రామసభల్లో ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను ప్రజ లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం రైతులకు అవసరమైన విత్తనాలను పంపిణీ చేశారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీరాములు, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో మంగాపురనాథ్, ఇతర శాఖల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వినుకొండలో..

పట్టణంలోని ఎస్ఎస్‌పీ కాలనీ 1,2 సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకయ్య పాల్గొని మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నూజెండ్లలో...

వినుకొండ(నూజెండ్ల): జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నూజెండ్ల మండలంలోని పువ్వాడ, నూజెండ్ల గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో ఎంపీపీ మేడం జయరామిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. ఆధార్ నమోదు కేంద్రం, రైతులకు కంది విత్తనాలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుబాబు, ఎంపీడీవో వీరభద్రాచారి, జడ్పీటీసీ జడ్డా సుబ్బులు రామయ్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వరరెడ్డి, చిన్నతరహా పరిశ్రమల డైరెక్టర్ తలారి ఆంజనేయులు ఒంగూరి ప్రసాద్, అన్ని శాఖల మండలస్థాయి అధికారులు, గ్రామసచివాలయ సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులకు మేలు చేయడమే ధ్యేయం

యడ్లపాడు: అర్హులందరికీ పథకాలు అందలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తహసీల్దార్ ఎస్.నాగమల్లేశ్వరరావు చెప్పారు. మండలంలోని జాలాది గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. స్థానిక గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన ఈ సదస్సులో లబ్ధిదారులకు కావల్సిన సర్టిఫికెట్లను అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చారన్నారు. స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాల ద్వారా అర్జీలు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అర్హత ఉండి ఇంకా పథకాలు దరిచేరని వారు ఎవరైనా ఉంటే జగనన్న సురక్ష సదస్సులో అర్జీలిస్తే పరిశీలించి పథకాలు అందజేస్తారన్నారు. అనంతరం కుల, ఆదాయ, రేషన్, ఆధార్ వంటి 96 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఘంటా శంకర్, మండల సచివాలయ కన్వీనర్ రాచమంటి చింతారావు, ఎంపీడీవో వై హనుమారెడ్డి, ఈవోపీఆర్డీ వరూధిని, కార్యదర్శి సురేష్, ఘంటా రాము, పందుల బుల్లెబ్బాయి, తెనాలి అంకమ్మరావు, బొల్లినేని మదన్‌మోహన్ రావు, జరుగుల శేషగిరి, మానం శంకరరావు, ఉర్లకొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తూబాడులో జగనన్న సురక్ష కార్యక్రమం

నాదెండ్ల: ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగితే గానీ రాని ధ్రువీకరణ పత్రాలను రూపాయి ఖర్చు లేకుండా కేవలం గంటల వ్యవధిలోనే ప్రజలకు అందిస్తూ అత్యద్భుతమైన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించారని జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్ రావు చెప్పారు. తూబాడు సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పరిధిలో 1725 గృహాలకు గాను 1269 గృహాలను వలంటీర్లు, సచివాలయ సిబ్బంది సందర్శించారు. 403 మంది లబ్ధిదారులకు అధికారులు, నాయకులు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోళ్ళమూడి కాశయ్య అధ్యక్షతన ఏర్పాటైన సభలో జెడ్పీటీసీ మస్తాన్‌రావు మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన ప్రతికార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం చిత్తశుద్ధిగా అమలు చేస్తూ ప్రజారంజక పాలన సాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తలతోటి రాణి, తహసీల్దార్ ఏవీ రమణ, ఎంపీడీవో జాకీర్ హుస్సేన్, ఏవో హరి ప్రసాద్, గణపవరం, నాదెండ్ల సొసైటీల చైర్మన్లు మంగు ఏడుకొండలు, కురుకుంట్ల వెంకటరెడ్డి, జగనన్న సురక్ష మండల కన్వీనర్ అల్లడి రవికుమార్, నాయకులు మద్దూరి కోటిరెడ్డి, చందవరం వీరారెడ్డి, బుచ్చయ్య మాస్టారు, బ్రహ్మయ్య, రత్తయ్య, ఏరువా సుందరరెడ్డి, కాసు జార్జిరెడ్డి, ఉయ్యూరు చిన్నపరెడ్డి, గాదె శౌరిరెడ్డి, కాసు చిన్నపరెడ్డి, కోయలమూడి సాంబశివరావు, వీఆర్వో అశోక్, పంచాయతీ కార్యదర్శి జరీనా, ఎంఎల్‌వో రామయ్య, ఏపీవో పుష్పరాజు, డీటీ అనురాధ, ఆర్ఐ రమీజా, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు సమర్థంగా పనిచేస్తున్నారు

వినుకొండ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి



లబ్ధిదారుకు ధ్రువపత్రం అందజేస్తున్న డాక్టర్ బ్రహ్మారెడ్డి, కమిషనర్ రామ్మోహన్

నరసరావుపేట: వలంటీర్లు కోవిడ్ సమయంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందజేయడంలో సమర్థవంతంగా పనిచేస్తున్నారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, వినుకొండ నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. అరండల్‌పేటలోని 18వ వార్డు సచివాలయంకు ఎదురుగా బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహన్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సమస్యలు తీర్చేందుకు గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం ఏర్పాటు చేసి ఎమ్మెల్యేలను గడపగడపకు వెళ్లి సమస్యలు తెలుసుకునే విధంగా చేశారన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయాలనే ఉద్దేశ్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. వలంటీర్లు, గృహసారధులు సమన్వయంతో సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని కోరారు. కమిషనర్ రామ్మోహన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి అందజేయాలనే ఉద్దేశ్యంతో జగనన్న సురక్ష నిర్వహిస్తున్నారన్నారు. ఈసందర్భంగా 18, 19 వార్డులకు చెందిన ప్రజలు దరఖాస్తు చేసుకున్న వారికి ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఐ జబ్బార్, నాయకులు వేముల శివ, జమ్ముల రాధాకృష్ణ, బ్రహ్మారెడ్డి, రవివర్మ, చంద్రశేఖర్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుపై ఇంటింటి సర్వే

సత్తెనపల్లి ఆర్డీఓ రాజకుమారి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ రాజకుమారి

సత్తెనపల్లి(ముప్పాళ్ల): ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయించిన స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 లో భాగంగా నియోజకవర్గంలో ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు సత్తెనపల్లి ఆర్డీఓ బి.రాజకుమారి తెలిపారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నేతలతో ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, సవరణలపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పోలింగ్‌స్టేషన్ బీఎల్ఓలు 21 జూలై 2023 నుంచి నెల రోజుల పాటు ఇంటింటికి వెళ్లి ఓటర్ల సర్వే చేపడుతున్నట్లు వివరించారు. కొత్త ఓటర్ల నమోదుతో పాటుగా చనిపోయిన వారి ఓట్ల తొలగింపు అనంతరం తుది జాబితాలను ప్రచురించటం జరుగుతుందని పేర్కొన్నారు. జీరో డోర్ నంబర్‌తో ఉన్న ఓటర్లను సవరణ చేయించాలన్నారు. డిగ్రీ, ఇంజినీరింగ్, వైద్య కళాశాలల వద్ద ప్రత్యేక క్యాంపు నిర్వహించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని చెప్పారు. నియోజకవర్గంలో హోమ్‌లెస్ షెల్టర్ ఉన్న వారిని గుర్తించి వారికి ఓటు హక్కు కోసం దరఖాస్తు చేయించాలన్నారు. అలాగే థర్డ్ జెండర్ వ్యక్తులను ఓటరుగా నమోదు చేయించుటకు బీఎల్ఓ లద్వారా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్లు సురేష్‌నాయక్(సత్తెనపల్లి), భవానీశంకర్(ముప్పాళ్ళ), నళిని(రాజుపాలెం) పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించాలి

ముప్పాళ్ల: మండలంలోని అన్ని గ్రామాల్లోను జీరో డోర్ నంబర్ ఉన్న ఓటర్ల వివరాలు, ఒకే డోర్ నంబర్‌తో పది కంటే ఎక్కువ ఓటర్లుగా నమోదైన వారి వివరాలు సేకరించి వారితో సవరణ దరఖాస్తులు చేయించాలని తహసీల్దార్ ఎం.భవానీశంకర్ చెప్పారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓల సమావేశం బుధవారం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ వందేళ్ల కంటే పై బడిన వారి వివరాలు సేకరించాలని సూచించారు. ప్రతి ఒక్క బూత్‌స్థాయి అధికారి డోర్ టూ డోర్ క్యాంపయిన్ నిర్వహించి 18 ఏళ్లు నిండిన యువతి, యువకులకు ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో డెప్యూటీ తహసీల్దార్ సీహెచ్ లక్ష్మీప్రసాద్, ఆర్ఐలు పవన్‌కుమార్, కపిల్‌దేవ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

కంటి, దంత వైద్య శిబిరానికి విశేష స్పందన



కంటెపూడిలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి యమున

సత్తెనపల్లి(ముప్పాళ్ల): సత్తెనపల్లి మండలంలోని కంటెపూడిలోని లూథరన్ దేవాలయంలో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి, దంత వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచి యమున ప్రారంభించారు. వైద్యులు వాసుదేవరావు మాట్లాడుతూ వర్షాకాలంలో తడి చేతులతో కళ్లను తాకరాదని, కంటి సమస్యలు బాధించినట్లయితే వెంటనే వైద్యుడిని సంప్రదించి వారి సలహా ద్వారా సంరక్షణ పద్ధతులు పాటించాలన్నారు. దంతవైద్య నిపుణులు కొమ్మూరిబాజిబాబు మాట్లాడుతూ ఎలాంటి ఆహారం తీసుకున్న నోటి ద్వారా శరీరంలోని ప్రతి భాగానికి చేరుతుందని, కావున నోటి శుభ్రత మన ఆరోగ్య భద్రతగా పేర్కొన్నారు. శిబిరంలో 180 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, నూతన చర్చి ఫాదర్ రెవరెండ్ శ్యామ్‌కుమార్, డెలిగేట్ రోశయ్య, ఫౌండేషన్ సభ్యులు వనిత, సురేష్, సోమశేఖర్ పాల్గొన్నారు.

కక్ష సాధింపు చేయాల్సిన అవసరం లేదు

వైఎస్సార్ సీపీ నాయకుడు చల్లంచర్ల

సత్తెనపల్లి(ముప్పాళ్ల): రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపు చేయాల్సిన అవసరం వైఎస్సార్ సీపీకి లేదని, గత నాలుగేళ్లగా ఎప్పుడూ..ఎక్కడా లేదనే విషయం టీడీపీ నాయకులకు కూడా తెలుసునని వైఎస్సార్ సీపీ నాయకుడు చల్లంచర్ల సాంబశివరావు అన్నారు. స్థానిక కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో తహసీల్దార్ కార్యాలయం భవన నిర్మాణానికి గాను ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని తొలగించారంటూ టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలను ఖండించారు. 2017లో రూ.60లక్షల రెవెన్యూ నిధులతో తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి అప్పటి సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు శిలాఫలకం ఆవిష్కరించినట్లు చెప్పారు. ఎన్నికల సమయానికి 60శాతం పనులు మాత్రమే పూర్తి చేశారని, అసంపూర్తిగా భవనాన్ని వదిలేశారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసంపూర్తిగా ఉన్న భవనాన్ని డీఎంఎఫ్(డిస్టిక్ మైనింగ్‌ఫండ్) నుంచి రూ.42 లక్షల సమీకరించి పనులు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. అందులో భాగంగానే స్కిల్‌డెవలప్‌మెంట్ భవనాన్ని అదనంగా నిర్మిస్తున్నామని చెప్పారు. కార్యాలయానికి వచ్చే రహదారి నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో మధ్యలో అడ్డుగా ఉన్న శిలాఫలకం అధికారులు తాత్కాలికంగా తొలగించి పక్కన పెట్టారన్నారు. ఎక్కడా ధ్వంసం చేయలేదని వివరించారు. టీడీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని చెప్పారు. పట్టణ కన్వీనర్ సహారామౌలాలి, రూరల్‌మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు పాల్గొన్నారు.

ఘనంగా నాబార్డు ఆవిర్భావ దినోత్సవం



ఎరువులు అందజేస్తున్న హెచ్ఓ నవీన్‌కుమార్, ఏఓ కె.దేవదాసు, అవార్డు కో ఆర్డినేటర్ సుధాకర్

నకరికల్లు: గిరిజన రైతులకు 90శాతం రాయితీపై డ్రిప్ పైపులను పంపిణీ చేయనున్నట్లు హార్టికల్చర్ అధికారి డి.నవీన్‌కుమార్ తెలిపారు. నాబార్డ్ ఆవిర్భావ దినోత్సవాన్ని అవార్డు సంస్థ ఆధ్వర్యంలో శివాపురంతండా, ఉదయ్‌నగర్‌లలో బుధవారం నిర్వహించారు. రైతులకు వానపాముల ఎరువు, వేప పిండి పంపిణీ చేశారు. నవీన్‌కుమార్ మాట్లాడుతూ కూరగాయలు పెంచే రైతులకు ఎకరాకు రూ.8వేల సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు. మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు మాట్లాడుతూ ఈ-క్రాప్ నమోదు చేసుకున్న పొలాలకు ప్రభుత్వ రాయితీలు వర్తిస్తాయని చెప్పారు. అవార్డ్ సంస్థ కో ఆర్డినేటర్ ఎం.సుధాకరరావు మాట్లాడుతూ పండ్ల మొక్కల పెంపకంతో సుస్థిర ఆర్థికాభివృద్ధి సాధించవచ్చన్నారు. వేప పిండి, వానపాముల ఎరువు ఒక్కొక్కరికీ 150 కేజీల చొప్పున ఉచితంగా 60 మంది రైతుకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అవార్డు సంస్థ సభ్యులు ప్రకాశరావు, శ్రీనివాసరావు, సక్రూనాయక్ పాల్గొన్నారు.

రీసర్వే వేగవంతం చేయాలి

ఈపూరు: రీసర్వే పనులు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించి రెవెన్యూ సిబ్బందితో సమావేశమయ్యారు. రీసర్వే పనులను పూర్తయి పాస్‌పుస్తకాలు వచ్చిన గ్రామాలకు పాస్ పుస్తకాలను పంపిణీ చేయాలన్నారు. అలాగే కౌలు రైతు కార్డులు కూడా నియమ నిబంధనల ప్రకారం అవగాహన కల్పించి అందజేయాలని, కౌలు రైతు కార్డులు కూడా ఎక్కువగా అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లునాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హత కలిగిన కౌలు రైతుకు సాగుధ్రువీకరణ పత్రాలు

శావల్యాపురం: అర్హత కలిగిన కౌలు రైతులందరికీ పంట సాగు ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టరు శ్యాంప్రసాదు అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 55 వేల మంది కౌలు రైతులకు పంట సాగు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడానికి లక్ష్యంగా ఎంచుకున్నామని, అందులో భాగంగా ఇప్పటి వరకు 25 వేల మంది కౌలు రైతులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశామన్నారు. అర్హత కలిగిన ప్రతి కౌలు రైతుకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో విచారణ చేసి పంట సాగు పత్రాలను అందజేయాలన్నారు. సర్వర్ సమస్య కారణంగా రీసర్వే పనులు జాప్యం అవుతున్నాయని తహసీల్దారు షేక్ జాన్‌సైదులు, జాయింట్ కలెక్టరు దృష్టికి తేగా సమ స్య పరిష్కారిస్తామన్నారు. ఆగష్టు నెలలో నూతన రైస్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం నుంచి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు మంజూరు చేయటమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం రీసర్వే పనులపై రెవెన్యూ అధికారులతో మాట్లాడారు.